మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి పరామర్శ

ఉపేంద్ర ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుంటున్న మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

ఆత్మకూర్.ఎస్, మార్చి 28: మండల పరిధిలోని పాతర్లపహాడ్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ఆరెంపుల సైదులు భార్య ఉపేంద్ర అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని గుడ్ లైఫ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి శుక్రవారం ఉపేంద్రను పరామర్శించారు. ఆమె ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. జగదీశ్‌రెడ్డి వెంట జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ పుట్ట కిశోర్, సింగిల్ విండో చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు బ్రహ్మంగౌడ్, బొల్ల వెంకటరెడ్డి ఉన్నారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

● మండలాధ్యక్షుడు శీలం సైదులు

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శీలం సైదులు

మోతె, మార్చి 28: బీఆర్ఎస్ బలోపేతానికి కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు శీలం సైదులు అన్నారు. శుక్రవారం మండలంలోని గోల్‌తండాలో బీఆర్ఎస్ గ్రామశాఖ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గుగులోతు ఘటోజి, కమిటీ సభ్యులుగా శివాజీ, రవీందర్, మంగీలాల్, లక్ష్మణ్‌ను ఎన్నుకున్నారు. అదేవిధంగా గ్రామశాఖ యూత్ అధ్యక్షుడిగా సందీప్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీల హామీలలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ కాక, పెట్టుబడి సాయం రాక, వ్యవసాయానికి నీరు లేక నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ఏలూరు వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి మద్ది మధుసూదన్‌రెడ్డి, బానోత్ వెంకన్న, గోల్‌తండా మాజీ సర్పంచు గుగులోతు శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

సబ్సిడీపై మహిళా రైతులకు వ్యవసాయ పనిముట్లు

తిరుమలగిరి, మార్చి 28: మహిళా రైతులకు 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు అందజేయనున్నామని, ఆసక్తి ఉన్నవారు ఈ నెల 31 వరకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ బ్యాటరీ మందు పంపులు 5, పవర్ స్ప్రేయర్లు 6, రొటోవేటర్లు 2, కల్టివేటర్ యంత్రాలు 3, వరిగడ్డి చుట్టే యంత్రం 1 అందుబాటులో ఉన్నాయని తెలిపారు. దరఖాస్తుతో పాటు పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు జిరాక్స్‌లు, ఫొటో మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో అందజేయాలని సూచించారు. కస్టర్ల వారీగా కూడా ఏఈఓలకు దరఖాస్తులు అందజేయవచ్చని తెలిపారు.

మద్దిరాల: వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద మహిళా రైతులకు సబ్సిడీపై అందించే వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు కోసం దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి అనీసారూఫి అన్నారు. బ్యాటరీ స్ప్రేయర్లు-5, పవర్ స్ప్రేయర్లు-6, రొటోవేటర్లు-2, డిస్క్ హారోస్, కల్టివేటర్స్, ఎంబీ ప్లవ్-3, బండ్ ఫార్మర్-1, బ్రష్ కట్టర్-1, సీడ్ కమ్ ఎరువు డ్రిల్-1 50 శాతం సబ్సిడీపై ఇవ్వనున్నట్లు చెప్పారు. అర్హులు రైతు వేదికల్లో దరఖాస్తులు అందజేయాలని సూచించారు.

కోదాడ రూరల్: మహిళా రైతులు వ్యవసాయ పనిముట్లు, యంత్రాల కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రజని కోరారు. రైతు వేదికల్లో ఏఈఓలకు దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో ఒకరికి జైలు.. ఆరుగురికి జరిమానా

సూర్యాపేట టౌన్, మార్చి 28: మద్యం తాగి వాహనాలు నడిపిన ఏడుగురిని అరెస్టు చేసి సూర్యాపేట స్పెషల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ బి.వెంకటరమణ ఎదుట శుక్రవారం హాజరు పర్చగా ఒకరికి జైలు శిక్ష, ఆరుగురికి జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేశారని సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం తెలిపారు. ఈ నెల 27న సూర్యాపేట పట్టణంలోని పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ సిబ్బంది డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించగా ఏడుగురు పట్టుబడ్డారని తెలిపారు. వారిని న్యాయమూర్తి ఎదుట హాజరు పర్చగా ఒకరికి రెండు రోజుల జైలు శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా, మిగిలిన వారికి రూ.వెయ్యి చొప్పున జరిమానా విధించారని వెల్లడించారు. వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

'మీ సేవ కేంద్రాల్లో అధిక వసూళ్లకు పాల్పడితే చర్యలు'

సమావేశంలో మాట్లాడుతున్న తాసీల్దార్ శ్రీకాంత్

మోతె, మార్చి 28: మీ సేవ కేంద్రాల్లో అధిక వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తాసీల్దార్ శ్రీకాంత్ హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రంలో మీ సేవ కేంద్రాల నిర్వాహకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దరఖాస్తులు చేసే సమయంలో ఎలాంటి తప్పులు లేకుండా చూడాలని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ నిబంధనల మేర సేవలు అందించాలని తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ సుజీత్‌కుమార్, జూనియర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

'మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి'

గరిడేపల్లి, మార్చి 28: యువత, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పిస్తూ హుజూర్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగం-1 ఆధ్వర్యంలో మండలంలోని రాయినిగూడెం గ్రామంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. విద్యార్థి మేలుకో-మాదక ద్రవ్యాల వినియోగం మానుకో అంటూ నినాదాలు చేశారు. మాదక ద్రవ్యాలతో జీవితాలు ఆగం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ బి.నాగార్జున, వలంటీర్లు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

డాక్యుమెంట్ పోయినది
చప్పిడి అంజిరెడ్డి, S/o.చప్పిడి నర్సిరెడ్డి, H.No.ఎం.4-35, జిల్లెదుచెల్క-అంకిరెడ్డిగూడెం గ్రామం, చౌటుప్పల్ మండలం, జిల్లా యాదాద్రి భువనగిరి నా యొక్క ఒరిజినల్ సేల్‌డీడ్ డాక్యుమెంట్ నెం.1501/1996, Sy No.236&237, Plot No.86(200.00 yards) 19.3.2025 రోజున ఇంటి నుండి చౌటుప్పల్‌కు ప్రయాణిస్తుండగా మార్గమధ్యంలో పోయినది. దొరికినవారు సంప్ర||7386881257.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | ఉమ్మడి నల్గొండ: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777630 | చౌటుప్పల్: 9182777638

రోడ్డు భద్రత నిబంధనలను ఉల్లంఘిస్తే కేసులు

● ఎస్పీ నరసింహ

పోలీస్ సిబ్బందికి పరికరాలు అందజేస్తున్న ఎస్పీ నరసింహ

సూర్యాపేట టౌన్, మార్చి 28: వాహనాల తనిఖీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ విధుల నిర్వహణ సమయంలో పోలీస్ సిబ్బంది స్వీయ రక్షణ కలిగి ఉండాలని, పలు జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ కె.నరసింహ సూచించారు. సమస్యలు ఉంటే అధికారులకు తెలపాలని అన్నారు. పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల తనిఖీల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించిన భద్రతా సామగ్రిని, రేడియం స్టిక్కరింగ్ రోల్స్, డ్రంకెన్ డ్రైవ్ తనిఖీ చేసే బ్రీత్ అనలైజర్ పరికరం తదితర సామగ్రిని శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ కె.నరసింహ సిబ్బందికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనిఖీల సమయంలో మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై, రోడ్డు భద్రత నియమాలను ఉల్లంఘించే వారిపై కేసులు నమోదు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రణాళిక ప్రకారం పని చేయాలని అన్నారు. మోటార్ ట్రాన్స్‌పోర్ట్ చట్టం నిబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపితే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ నరసింహాచారి, సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ వీర రాఘవులు, ఆర్ఐ నారాయణరాజు, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ఆర్ఎస్ఐ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన డీఈఓ

పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఈఓ అశోక్

మునగాల, మార్చి 28: మండల కేంద్రంలోని న్యూ ప్రజ్ఞా పాఠశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని డీఈఓ అశోక్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తాసీల్దార్ ఆంజనేయులు, ఎంపీడీఓ రమేశ్ దీన్‌దయాల్, ఎంఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రైతులపై దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

● ఎస్‌కేఎం ఆధ్వర్యంలో ప్రధాని దిష్టిబొమ్మ దహనం

ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎస్‌కేఎం నాయకులు

సూర్యాపేట టౌన్, మార్చి 28: రైతాంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో శిబిరాలు ఏర్పాటు చేసుకొని శాంతియుత నిరసన కార్యక్రమాలు చేపడుతున్న రైతాంగంపై పోలీసులు దాడి చేసి శిబిరాలను కూల్చి అక్రమ కేసులు పెట్టారని, రైతులపై దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కేఎం) జిల్లా కన్వీనర్లు మండారి డేవిడ్‌కుమార్, ముల్కలపల్లి రాములు, వరికుప్పల వెంకన్న, మట్టిపల్లి సైదులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎస్‌కేఎం దేశవ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం స్థానిక కొత్త బస్టాండ్ వద్ద ప్రధాని మోదీ దిష్టిబొమ్మను దహనం చేసి మాట్లాడారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రైతులపై పంజాబ్‌లోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం కేసులు నమోదు చేసిందని, 600 మంది రైతులను అరెస్టు చేసిందని అన్నారు. ఆప్ ప్రభుత్వం బీజేపీకి తొత్తుగా మారడం తగదన్నారు. ఇప్పటికైనా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో మరిన్ని పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కేఎం జిల్లా నాయకులు షేక్ నజీర్, గంట నాగయ్య, వేల్పుల వెంకన్న, కునుకుంట్ల సైదులు, ధనియాకుల శ్రీకాంత్, దాసరి శ్రీనివాస్, దేశోజు మధు, వీరబోయిన లింగయ్య, బొల్క పవన్, సుభాని తదితరులు పాల్గొన్నారు.

'రైతుల సహకారంతోనే సహకార సంఘం అభివృద్ధి'

చిలుకూరు, మార్చి 28: రైతుల సహకారంతోనే సంఘం అభివృద్ధి చెందుతుందని బేతవోలు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ బజ్జూరి రవీందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బేతవోలు పీఏసీఎస్‌లో జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులుకు ఇప్పటి వరకు దీర్ఘకాలిక రుణాలు రూ.1.14 కోట్లు, స్వల్పకాలిక రుణాలు రూ.1.80 కోట్లు అందించినట్లు తెలిపారు. ఎరువుల సకాలంలో అందిస్తూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా నలుగురు రైతులకు రూ.20 లక్షల దీర్ఘకాలిక రుణాలను అందజేశారు. కార్యక్రమంలో సీఈఓ పాషా, డైరెక్టర్లు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి: సహకార సంఘాల ద్వారా అందించే రుణాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని గడ్డిపల్లి పీఏసీఎస్ చైర్మన్ గంటా సుధాకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం నిర్వహించిన మహాజన సభలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శానం వీరభద్రయ్య, గడ్డిపల్లి మాజీ సర్పంచ్ సుందరి నాగేశ్వరరావు, డైరెక్టర్లు భద్రయ్య, కృష్ణయ్య, ఆకుల అరవింద్, నగేశ్, జానకిరామయ్య పాల్గొన్నారు.

కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాన్సర్ పరీక్షల క్యాంపు

వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి

కోదాడ, మార్చి 28: హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం నిర్వహించిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షల క్యాంపును ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాధి నిర్ధారణ పరీక్షల ఖర్చులు భరించలేని పేదల కోసం మొబైల్ వాహనం ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా సుమారు 300 మంది పరీక్షలు చేయించుకున్నట్లు డీఎంహెచ్ఓ కోటాచలం తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ వెంకటేశ్వర్లు, హాస్పిటల్ సూపరింటెండెంట్ దశరథ, డిప్యూటీ డీఎంహెచ్ఓ జయ మనోరి, బసవతారకం హాస్పిటల్ జనరల్ మేనేజర్ ఆదిత్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ నిరసన

కోదాడ ప్రధాన రహదారిపై నిరసన తెలుపుతున్న ముస్లింలు

నేరేడుచర్లలో నిరసన తెలుపుతున్న ముస్లింలు

నేరేడుచర్ల, మార్చి 28: కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఇచ్చిన పిలుపు మేరకు నేరేడుచర్ల లోని జాన్‌పహాడ్ రోడ్డులో ముస్లింలు నల్ల బ్యాడ్జీలు ధరించి శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేరేడుచర్ల మసీద్ ముఫ్తీ షోయబ్ ఆలం, సదర్ ఇబ్రహీం, ఖాదర్ ఖాన్, ఖాదర్ పాషా, ఖలీమ్, ఖాజా, హఫీజ్, గౌస్, హనీఫ్, ఖాదీర్, యాకూబ్, నజీర్, జాని తదితరులు పాల్గొన్నారు.

కోదాడలో..

కోదాడ: కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ముస్లింలు శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లింలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నదని ఆరోపించారు. బిల్లును ఉపసంహరించుకోకపోతే ఉద్యమిస్తామని తెలిపారు. నిరసన కార్యక్రమంలో మౌలానా అబ్దుల్ ఖాదీర్ రషాది, ముఫ్తీ అతార్ మౌలానా, నయీం, మహిమూద్, మహమ్మద్‌సాబ్, మునీర్, అలీ, అబ్బు, ఆసీఫ్ తదితరులు పాల్గొన్నారు.

'ఎన్నికల హామీలను నెరవేర్చాలి'

మేళ్లచెర్వు, మార్చి 28: ఎన్నికల హామీలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సూరిశెట్టి బసవయ్య డిమాండ్ చేశారు. మండల పరిధిలోని రామాపురం గ్రామంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు ఆ హామీలను మరిచిపోయారని విమర్శించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కొట్టె నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీల అమలులో విఫలం

● బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అంజిరెడ్డి

పాలకవీడు, మార్చి 28: ఆరు గ్యారెంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు అడ్డగోలు హామీలిచ్చి అధికారంలోకి వచ్చారని, ఇప్పుడు వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని పేర్కొన్నారు. హామీలను తక్షణమే అమలు చేయాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీకి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు సత్యనారాయణరెడ్డి, సైదిరెడ్డి, సైదులు, నాగయ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పెన్‌పహాడ్, మార్చి 28: మండల పరిధిలోని భక్తళాపురం సబ్ స్టేషన్‌లో కొత్తగా ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయనున్నందున సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో శనివారం ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 2 వరకు విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవు

తిరుమలగిరి, మార్చి 28: తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్‌కు నాలుగు రోజులు సెలవు ప్రకటిస్తున్నట్లు మార్కెట్ ఇన్‌చార్జి కార్యదర్శి అనిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.శనివారం అమావాస్య, ఆదివారం ఉగాది, సోమ, మంగళవారాల్లో రంజాన్ సెలవుల సందర్భంగా సెలవులు ప్రకటించినట్లు పేర్కొన్నారు. రైతులు బుధవారం సరుకులు తీసుకురావాలని ఆయన సూచించారు.

ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన ఈడీ

తిరుమలగిరి, మార్చి 28: మండల పరిధిలోని తొండ, నెల్లిబండ, అనంతారం ప్రాథమిక పాఠశాలలను ప్రభుత్వ పాఠశాలల ఈడీ మధుసూదన్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్, జాలి ఫోనిక్స్, మిడ్ డే మీల్స్ తదితర కార్యక్రమాలను పరిశీలించారు. అదే విధంగా విద్యార్థుల సీసీఈ రికార్డులను, ఉపాధ్యాయుల రిజిస్టర్లను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంఈఓ శాంతయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో మొక్కలను సంరక్షించాలి : ఎంపీడీఓ

నూతనకల్, మార్చి 28: వేసవి దృష్ట్యా నర్సరీల్లోని మొక్కలను సంరక్షించాలని ఎంపీడీఓ సునీత అన్నారు. మండలంలోని వెంకేపల్లి, చిల్పకుంట్ల, ఎర్రపహాడ్ గ్రామాల్లోని నర్సరీలను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలకు క్రమం తప్పకుండా నీరందించాలని నిర్వాహకులకు సూచించారు. ప్రతి నర్సరీకి గ్రీన్ నెట్ ఏర్పాటు చేయాలన్నారు. ఎండిపోయిన మొక్కల స్థానంలో కొత్తవి నాటాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శులు ఉమేశ్, మధు పాల్గొన్నారు.

30న సీఎం సభ : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్‌లో సింగిల్ బెడ్రూం ఇండ్లను పరిశీలిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్, మార్చి 28: ఈ నెల 30వ తేదీన హుజూర్‌నగర్‌లో జరుగనున్న సీఎం సభను విజయవంతం చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హుజూర్‌నగర్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు చెప్పారు. అంతకు ముందు సీఎం సభ ఏర్పాట్లను, సింగిల్ బెడ్రూం ఇండ్లను పరిశీలించారు. కార్యక్రమంలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఐజీ సత్యనారాయణ, ఎస్పీ నరసింహ, ఆర్డీఓ శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'కార్మికులు ఒత్తిడి లేకుండా పని చేయాలి'

మాట్లాడుతున్న డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ శ్రీదేవి

సూర్యాపేట టౌన్, మార్చి 28: పరిశ్రమల్లో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు ఒత్తిడికి గురికాకుండా ఏకాగ్రతతో పని చేయాలని డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి అన్నారు. శుక్రవారం స్థానిక సువెన్ ఫార్మాస్యూటికల్ కంపెనీలో నిర్వహించిన 54వ జాతీయ భద్రతా ముగింపు వారోత్సవాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు. కంపెనీ యాజమాన్యం అందిస్తున్న భద్రతా పరికరాలను ప్రతి ఒక్కరూ ధరించి ప్రమాదాలు జరుగకుండా చూసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కంపెనీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ ఎం.రమేశ్‌బాబు, రమణ, డి.వి.శేషగిరి, డి.సుధాకర్, పి.జె.రాయుడు, టి.శ్రీనివాస్, బగ్గ వెంకటరమణ, సైదులు పాల్గొన్నారు.

'కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి'

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీను

హుజూర్‌నగర్, మార్చి 28: కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణంలో దినసరి కూలీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు గడుస్తున్నా హామీలు అమలు చేయకుండా కార్మికులకు మొండి చెయ్యి చూపిందని విమర్శించారు. కార్యక్రమంలో చింతల వెంకటమ్మ, మోదాల గోపమ్మ, మంగ, చంద్రకళ, పార్వతి, నాగవల్లి, సైదమ్మ, పద్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

పేద ముస్లిం విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంఈఓ సలీంషరీఫ్

కోదాడ రూరల్, మార్చి 28: రంజాన్‌ను పురస్కరించుకొని కోదాడ ప్రభుత్వ పాఠశాలకు చెందిన పేద ముస్లిం విద్యార్థులకు జమాతే ఇస్లామీ హిందూ సంస్థ అధ్యక్షుడు ఎస్‌కే.జానిమియా, మిత్రమండలి ఆధ్వర్యంలో శుక్రవారం దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎండీ.సలీంషరీఫ్, ఇన్‌చార్జి హెచ్ఎం డి.మార్కండేయ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువత డ్రగ్స్ జోలికి వెళ్లొద్దు

● ప్రభుత్వ ఉపాధ్యాయుడి ప్రచారం

కరపత్రాలతో ప్రచారం నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు ప్రభాకర్

ఆత్మకూర్.ఎస్, మార్చి 28: యువత డ్రగ్స్, ధూమపానం, మద్యపానం వంటి వాటి జోలికి వెళ్లొద్దని మద్దిరాల మండలంలోని గోరెంట్ల హైస్కూల్ తెలుగు ఉపాధ్యాయుడు రాచకొండ ప్రభాకర్‌గౌడ్ శుక్రవారం నెమ్మికల్ సంతలో కరపత్రాలు పంచుతూ అవగాహన కల్పించారు. 'డ్రగ్స్ వద్దు - ప్రాణం ముద్దు' అని నినాదంతో కూడిన నల్లని దుస్తులు ధరించి మైక్ పట్టుకొని ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయ